విద్యార్థులకు ఉచిత దంతవైద్య పరీక్షలు

పెద్దేముల్ జూలై 30: మండల పరిధిలోని కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం వికారాబాద్ లోని శ్రీ సాయి కాలేజీ వైద్య బృందం ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్న చిన్న సమస్యలున్న విద్యార్థులకు అవసరమైన మందులను ఇచ్చారు. పెద్ద సమస్యలున్న వారిని వికారాబాద్ డెంటల్ దవాఖానకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శివకుమార్, డాక్టర్లు షరీఫ్, శ్రేయ, శ్వేత, శివాని, శ్రీలేఖ, అమూల్య, భవానీ, పీఆర్వో సి.రవీందర్‌గౌడ్, సోషల్ వర్కర్ వెంకట్ అలవేలు, యూసుఫ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కులకచర్ల, జూలై 30: మండల కేంద్రంలోని ఆముదాలగడ్డ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన మొండి సాయిలు అమ్మ మృతి చెందింది. విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బొలసాని భీమ్ రెడ్డి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలుపుతూ అంత్యక్రియలకు తక్షణసాయంగా ఐదు వేల రూపాయలు స్థానిక నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెలిమిళిఆనందం, మిద్దె భీమయ్య ఉన్నారు.

వానకాలం సాగు లేనట్లే

• నిండని చెరువులు కుంటలు • 22 వేల ఎకరాలకుగాను 6500 ఎకరాల్లోనే వరినాట్లు

బొంరాస్‌పేట, జూలై 30 : మండలంలో వానాకాలం వరిసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. వానకాలంలో చెరువులు, కుంటల కింద రైతులు వరి పంటను సాగు చేస్తుంటారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలవుతున్నా మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. దీంతో చెరువులు, కుంటల్లోకి వరద నీరు చేరలేదు. ఫలితంగా వీటికింద ఉన్న ఆయకట్టు బీడుగానే మిగిలే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంవత్సరం సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో చెరువులు, కుంటలు నిండుతాయని వానాకాలంలో వరి పంటను సాగు చేయవచ్చని రైతులు ఎంతో ఆశించారు. కానీ రైతుల ఆశలు నెరవేరేలా కనిపించడం లేదు. గత రెండు సంవత్సరాలలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండాయి. దీంతో వానాకాలంలో జిల్లాస్థాయిలోనే అత్యధికంగా మండలంలో 20,762 ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 6500 ఎకరాలలో మాత్రమే వరినాట్లు వేశారు. ఆగస్టు రెండవ వారం వరకు వరినాట్లకు అవకాశం ఉన్నా వర్షాల జాడ లేకపోవడంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు మెట్ట పంటలకు అనుకూలంగా ఉన్నాయి. భారీ వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయ బోర్లలో కూడా నీటిమట్టం పెరగలేదు. దీంతో చాలా మంది రైతులు బోర్ల కింద వరినాట్లు వేయడానికి వెనుకంజ వేస్తున్నారు. మండలంలో బొంరాస్‌పేట, మెట్లకుంట, కొత్తూరు, బురాన్‌పూర్, దుద్యాల, పోలేపల్లి, తుంకిమెట్ల, వడిచెర్ల

బొంరాస్‌పేట పెద్ద చెరువులో సగం కూడా లేని నీరు

గ్రామాల్లో 12 నోటిఫైడ్ చెరువులు ఉన్నాయి. వీటికింద సుమారు 3500 ఎకరాలకుపైగా ఆయకట్టు ఉంది. నీటి వనరులు నిండక పోవడంతో వీటికింద ఉన్న ఆయకట్టంతా బీడుగానే ఉంది. మరోవైపు జూన్, జూలై నెలల్లో మండలంలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగానే వర్షం కురిసినా చెరువుల్లోకి నీరు రాలేదు. ముమ్ముందు భారీ వర్షాలు కురిసి చెరువులు నిండితేనే యాసంగి సాగుకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా వ్యవసాయ బోర్లలో నీటిమట్టం ఇంకా పడిపోయి పంటల సాగుకు గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలి

కార్మికులకు నిత్యావసర వస్తువులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, జూలై 30 : పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ సూచించారు. సోమవారం జరిగిన మున్సిపల్ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మురికినీరు నిలువ ఉండకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని చెప్పారు. తాగునీటి సరఫరాకు సంబంధించి పైప్‌లైన్ లీకేజీలను వెంటనే బాగు చేయించాలని సూచించారు. వీధిదీపాలను అవసరమైనచోట ఏర్పాటు చేయించాలని చెప్పారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సబ్బులు, నూనె, చెప్పులు, ఇతర నిత్యావసర వస్తువులను మున్సిపల్ చైర్మన్ అశోక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, ఎదిరె కృష్ణ, నాగేశ్వర్, వెంకటేశ్, శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు ముకుంద శేఖర్, సానియా సుల్తానా, ముజమిల్, నాయకులు బి.రవికుమార్, మల్లేశ్‌యాదవ్, రియాజ్, మేనేజర్ నరేశ్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు..



పూడూరు: బోనాల ముందు పోతు రాజులతో గ్రామ నాయకులు

పెద్దేముల్: కోట్ల గడి మైసమ్మ ఆలయానికి బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

పెద్దేముల్, జూలై 30:ఊరు వాడ సల్లంగా చూడు తల్లి అంటూ పెద్దేముల్ గ్రామ ప్రజలు కోట్ల గడి మైసమ్మకు మంగళవారం ఘనంగా ఆషాఢ మాస బోనాలు సమర్పించారు. సాయంత్రం మహిళలు, యువతులు ప్రత్యేకంగా బోనాలు తయారు చేసుకుని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కోట్లగడి మైసమ్మ అమ్మవారికి బోనా లను, నైవేద్యాలను సమర్పించారు. ఊరూవాడ, పాడిపంట, పిల్లాజల్లా అందరినీ సల్లంగా చూడు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు.

పూడూరు: మండల పరిధిలోని చన్గోముల్, కెరవెళ్లి, పూడూరు గ్రామా ల్లో ఘనంగా బోనాల పండుగా జరుపుకున్నారు. డప్పు వాయిద్యాలతో పోతురాజుల నృత్యాలు, ఆటపాటలతో మహిళలు దేవాలయాలకు చేరుకొని నైవేద్యాలు సమర్పించారు. చన్గోముల్ గ్రామంలో యాదగిరి గౌడ్, లింగప్ప, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, సాదిత్‌ఖాన్, హంజ త్‌పాషా, నవీన్‌కుమార్, నర్సింహులు, మల్లేశ్, రాజు, వెంకటయ్య, పూడూరులో మల్లేశం, నర్సింహ్మారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, లక్ష్మయ్య, సుబాన్, మదుసూధన్‌రెడ్డి, సతీష్‌పంతులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపాలి

మాట్లాడుతున్న తహసీల్దార్

బషీరాబాద్, జూలై 30 : సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేశ్ పిలుపునిచ్చారు. పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) పుర స్కరించుకొని జలాల్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని తెలిపారు. పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి గీత, గ్రామస్తులు ఉన్నారు.

పీఆర్‌టీయూ (టీఎస్) సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదు చేయిస్తున్న పీఆర్‌టీయూ(టీఎస్) నాయకులు

పూడూరు,జూలై 30 : మండల పరిధిలోని సోమన్‌గుర్తి, పెద్ద ఉమ్మెంతాల్, మేడిపల్లి కలాన్, చన్గోముల్, అంగడి చిట్టంపల్లి, మన్నెగూడ పాఠశాలల్లో పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం స్కావెంజర్లను వెంటనే నియమించాలని తెలిపారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బాకాయిలను చెల్లించి, 50 శాతం పీఆర్సీ ఫిట్మెంట్ ప్రకటించాలని కోరారు. జీవో నంబర్11,12 సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్ఎం పోస్టులు కల్పించాలన్నారు. మండల శాఖ అధ్యక్షుడు జహంగీర్,ప్రధాన కార్యదర్శి అంజిలయ్య,ఉపాధ్యాయులు రత్న, హనుమంత్‌రెడ్డి, కిష్టయ్య, మాధవరెడ్డి, శివకుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

స్కూల్ బస్సు బోల్తా..విద్యార్థులకు స్వల్ప గాయాలు

బషీరాబాద్, జూలై 30 : విద్యార్థులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం మండల పరిధిలోని నీళ్లపల్లి గ్రామ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు.. నీళ్లపల్లి గ్రామానికి విద్యార్థులను తాండూరులోని గౌతమి ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులను ఎక్కించుకొని డ్రైవర్ బయలుదేరాడు. గ్రామానికి కొంత దూరం ప్రయాణించగా ఎదురుగా వస్తున్న సైకిల్ మోటర్‌ను తప్పించే క్రమంలో బస్సు బోల్తా పడినట్లు చెప్పారు. ప్రమాదంలో విద్యార్థులకు, డ్రైవర్‌కు గ్రాయాలు కావడంతో, తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

సీఎం ప్రసంగాన్ని వీక్షించిన రైతులు

కులకచర్ల, జూలై 30: కులకచర్ల మండల కేంద్రంలో రెండో విడుత రుణమాఫీ సంబురాలు కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని మండల వ్యవసాయాధికారి వీరస్వామి తో కలిసి నాయకులు టీవీలో తిలకించారు. చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ రైతు వేదిక లో ఏఈఓ విశ్వనాథం ఆధ్వర్యంలో రుణ మాఫీ సంబురాలు ఘనంగా నిర్వహించారు.
దోమ :మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతురుణ మాఫీ సంబురాలు నిర్వహిం చారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆన్ లైన్ ప్రసంగాన్ని దోమ మండల రైతు లు వీక్షించారు. రైతులతో పాటుగా ప్రభు త్వ అధికారులు,మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం ప్రసంగాన్ని వీక్షించి రుణ మాఫీ విధివిధానాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదవరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఏవో ప్రభాకర్‌రావు, ఏఈవోలు కావ్య, చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

బషీరాబాద్, జూలై 30 : రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలని బషీరాబాద్ ఎస్సై రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటో, జీపు, ట్రాక్టర్ లారీ, డ్రైవర్లకు, వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అతి వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశముందన్నారు. పరిమితి వేగంతో ప్రయాణిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.
నంబర్ ప్లేట్ వేయించుకుని ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని పేర్కొన్నారు. అలాగే అన్ని పత్రాలు కలిగి ఉన్న ఆటో వాళ్లు పోలీస్ స్టేషన్‌కు వచ్చి సీరియల్ నెంబర్ వేయించుకో వాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

పొరుగు సేవల ఉద్యోగులకు వేతనాలు పెంచాలి

అల్లాపూర్‌లో పాఠశాల పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవోరామకృష్ణ

కులకచర్ల, జూలై 30: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహద పడతాయన్నారు. ప్రతి ఇంటి ముందు వివిధ రకాల మొక్కలను పెంచుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. అనంతరం అల్లాపూర్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు

ఇంటింటికీ పండ్ల మొక్కల పంపిణీ

ముజాహిద్ పూర్ గ్రామస్తులకు పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్న బీఎస్ ఆంజనేయులు

కులకచర్ల, జూలై 30: మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికీ పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని తెలిపారు. ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. గ్రామ ఉపసర్పంచ్ చంద్రభూపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి సంతోశ్, రాములు, బాలకిష్టయ్య, షర్ఫొద్దీన్, చంద్రయ్య పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

బంట్వారం(కోట్‌పల్లి), జూలై 30: అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ పేర్కొన్నారు. మంగళవారం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మండల తహసీల్దార్ మహేష్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, మహిబూబ్, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

కులకచర్ల, జూలై 30: మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గంగారాం తెలిపారు. 5, 6వ తరగతిలో ఎస్టీ విద్యార్థులు ప్రవేశానికి 2 ఖాళీలు ఉన్నాయని, 8వ తరగతిలో ఎస్టీ విద్యార్థులు ప్రవేశానికి 7 ఖాళీలు ఉన్నాయని, 9వ తరగతిలో ఎస్టీ విద్యార్థులు ప్రవేశానికి 5 ఖాళీలు ఉన్నాయని అన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో ఎస్టీలకు 11 ఖాళీలు, బైపీసీలో ఎస్టీలకు 22 సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆగస్టు 1న అర్హత గల విద్యార్థులు నేరుగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★అజీజ్ నగర్, మొయినాబాద్ రోడ్ గేటెడ్ కమ్యూనిటీ విల్లాలో పని చేయుటకు లేడీ సెక్యూరిటీ గార్డ్స్/జెంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: నెలకు 17,000/- ప్లస్ ESI, PF. వయస్సు: 20 నుండి 35 సంవత్సరాల లోపు. టెన్త్ పాస్, హైట్: 5.5''. సెల్: 8919606707 / 9848328701.
NT-98041
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE
The general public is hereby informed that my client is intending to purchase an agricultural land admeasuring Ac. 01-00 guntas in Survey No. 45/1/A, situated at Sajjanpally Village, Kanakamamidi Grampanchayath, Moinabad Mandal, Ranga Reddy District, bounded by: NORTH: Land of P.Dayakar Rao & Others, SOUTH: Land of P.Sugunakar Rao, EAST: Road, WEST: Land of Hamaiah and others, from Kamalapally Yadi Reddy, R/o. Sajjanpally Village, Moinabad Mandal, Ranga Reddy District, having purchased under Registered Document No. 3672/2013 and paid a token advance towards part sale consideration. If any person or persons are having any claim or claims, objections, right, title and interest, whatsoever in the above mentioned land, please contact undersigned with all relevant documents to show their ownership within 7 days from the date of this notice, otherwise, my client will be proceed further for registration of said land. Any objections received after expiry of the stipulated period will not be entertained.
Sd/- S.BALVANTH REDDY,
Advocate, TS/2101/1994,
H.No. 8-1-284/OU/591, O.U.Colony,
Shaikpet, Hyd-500 104,
Ph: 9010298 777.
Hyderabad, 29-07-2024.

ఉత్తమ సేవలకు తగిన గుర్తింపు

కులకచర్ల, జూలై 30 : ఉత్తమ సేవలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సతీశ్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్యాషియర్ రమేశ్ పదోన్నతి పై వెళుతున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీఎస్పీ నిర్వాహకులు మోత్కూర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాషియర్ రమేశ్ ఉత్తమ సేవలకు గాను పదోన్నతి లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సురేశ్, సిబ్బంది మీనా, వినోద్, రాఘవేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరని తహసీల్దార్..

ఆగిపోయిన కార్యకలాపాలు..ఆఫీసుచుట్టూ తిరుగుతున్న ప్రజలు

బంట్వారం, జూలై 30: ఉద్యోగుల బదిలీల్లో భాగంగా పది రోజుల క్రితమే ప్రభుత్వం తహసీల్దార్లను బదిలీ చేసింది. అందులో భాగంగా మండల తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ హైదారాబాద్‌కు బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో ఇక్కడికి రావాల్సిన తహసీల్దార్ ఇంకా రాలేదు. దీంతో కార్యాలయంలో అనేక పనులు ఆగిపోయినట్లు సిబ్బంది తెలిపారు. ఇప్పటికే రిజిష్ట్రేషన్లు చేయాల్సినవి సుమారు పదికి పైగా ఆగిపోయినట్లు సమాచారం. ఇవే కాక ఇతర కుల, ఆదాయ, తదితర సర్టిఫికెట్లు కావాల్సిన వారు కార్యాలయాల చుట్టూ తిరిగి పోతున్నారు. అయితే రెండు, మూడు రోజుల్లో తహసీల్దార్ వచ్చే అవకాశం ఉందని స్థానిక సిబ్బంది ప్రజలకు సర్దిచెబుతున్నారు.

చట్టాలపై.. గ్రామస్తులకు అవగాహన

మహాంతిపూర్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్సై అబ్దుల్ రవూఫ్

బొంరాస్‌పేట, జూలై 30: మండలంలోని మహాంతిపూర్ గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై అబ్దుల్ రవూఫ్ ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. హోట్టళ్లలో రెండు గ్లాసుల విధానం పాటించరాదని, దేవాలయాల్లో దళితులకు ప్రవేశం కల్పించకపోవడం వంటి వాటిని అమలు చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహింపట్నం/మహేశ్వరం : 80966 77962